జగిత్యాల: మాట్లాడుతున్న కలెక్టర్ సత్యప్రసాద్, పక్కన ఎస్పీ అశోక్‌కుమార్

జగిత్యాల: క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తున్న ఐఎంఏ సభ్యులు

జగిత్యాల రూరల్: మహిళలకు క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ టీచర్

అవగాహనతోనే క్యాన్సర్ నివారణ

- కలెక్టర్ సత్యప్రసాద్
- జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టిన అధికారులు

జగిత్యాల, ఫిబ్రవరి 4: క్యాన్సర్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారానే నివారించవచ్చని కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్, గైనకాలజిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం చేపట్టిన 2.5కే రన్‌ను ఆయన ఎస్పీ అశోక్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ, దేశంలో క్యాన్సర్‌తో జరుగుతున్న మరణాలు అత్యంత బాధాకరమని, ప్రజల్లో అవగాహన లోపమేనని ఇందుకు కారణమని పేర్కొన్నారు. క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తిస్తే పూర్తి స్థాయిలో నివారించవచ్చని తెలిపారు. ఎస్పీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ, వ్యాక్సిన్ చేయించుకోవడం ద్వారా గర్భాశయ క్యాన్సర్‌ను నివారించవచ్చని తెలిపారు. జగిత్యాల వైద్యులు 2.5 కే రన్ చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ జగిత్యాల అధ్యక్షుడు డాక్టర్ హేమంత్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాసరెడ్డి, గైనకాలజిస్టుల అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ పద్మిని, ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీలత, ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గురువారెడ్డి, కోశాధికారి డాక్టర్ సుధీర్‌కుమార్, మహిళా ప్రతినిధి డాక్టర్ రజిత, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై వైద్యుల అవగాహన ర్యాలీ

కోరుట్ల, ఫిబ్రవరి 4: పట్టణంలో కోరుట్ల, మెట్‌పల్లి అబ్స్ట్రేటిషియన్, గైనకాలజిస్టు సొసైటీ ఆఫ్ ఇండియా, ఐఎంఏ సంయుక్త ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై వైద్యులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. క్యాన్సర్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈసందర్భంగా సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ స్వీతి అనూప్‌రావు మాట్లాడుతూ, ఆరోగ్యపు ఆహార అలవాట్లు, శారీరక శ్రమ, వ్యాయామం, వ్యాక్సిన్లు, స్క్రీనింగ్ పరీక్షలతో క్యాన్సర్‌కు అడ్డుకట్ట వేయవచ్చని తెలిపారు. ర్యాలీలో సొసైటీ కార్యదర్శి హెప్సిబా జాకబ్, కోశాధికారి జ్యోత్స్న, ఐఎంఏ ప్రతినిధులు అనూప్‌రావు, రేగొండ రాజేశ్, పసునూరి మనోజ్‌కుమార్, జగదీశ్వర్, అన్వేష్, నరేశ్, రవికిరణ్, అబ్రహం, ఇంద్రనీల్, రమేశ్, శ్రీలత, రాజేశ్, అనురాధ, శృతి, విజయశ్రీ, గీత, ప్రియాంక, దీప్తి, మధుశ్రీ, హర్షిత, అనురాగ్, రాజేందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల: పట్టణంలో ర్యాలీలో పాల్గొన్న వైద్యులు

క్యాన్సర్ నివారణకు కృషి చేయాలి

జగిత్యాల రూరల్/పెగడపల్లి/రాయికల్, ఫిబ్రవరి 4: జగిత్యాల రూరల్ మండలం మోరపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రం-2లో మంగళవారం క్యాన్సర్ లక్షణాలు, నివారణ చర్యల గురించి అంగన్‌వాడీ టీచర్ సంకోజి పద్మారాణి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు. పెగడపల్లి మండలంలో ఐసీడీఎస్ అధికారులు, వైద్య సిబ్బంది క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీలు చేపట్టారు. ల్యాగలమర్రిలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుభద్ర, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్ జయప్రద పాల్గొన్నారు. రాయికల్ పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రం-5, మండలంలోని కస్తూర్బాలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో క్యాన్సర్ నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో మమత, అంగన్‌వాడీ టీచర్ రాజేశ్వరి, ఏఎన్ఎం సరిత, ఆశ కార్యకర్త జలజ, ఉపాధ్యాయుడు సిలివేరి రమేశ్, కేజీబీవీ ప్రత్యేకాధికారి శోభారాణి, అంగన్‌వాడీ టీచర్ రజితా దేవి, తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లి: మండల కేంద్రంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

కందుల కొనుగోళ్లు ప్రారంభం

ధర్మపురి/గొల్లపల్లి, ఫిబ్రవరి 4: ధర్మపురి ఏఎంసీలో ఎన్‌సీసీఎఫ్ మార్క్‌ఫెడ్, డీసీఎమ్మెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం మార్క్‌ఫెడ్ అధికారి రామకృష్ణ , డీసీఎమ్మెస్ అడిషనల్ బిజినెస్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. కొనుగోలు కేంద్రంలోనే కందులు విక్రయించి, క్వింటాలుకు రూ.7550 మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ కార్యదర్శి భూమన్న, తదితరులు పాల్గొన్నారు. అలాగే, గొల్లపల్లి మార్కెట్ యార్డ్‌లో కందుల కొనుగోలు కేంద్రాన్ని మార్క్‌ఫెడ్ అధికారి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏడీఎం శ్రీనివాస్ రెడ్డి, డీసీఎంఎస్ ఇన్‌చార్జి గుంత సంతోష్, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

తప్పుల తడకగా కులగణన సర్వే

జగిత్యాల, ఫిబ్రవరి 4: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే నివేదిక తప్పుల తడక అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన జిల్లా బీసీ సంక్షేమ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో 56 శాతానికి పైగా ఉన్న బీసీలను 46.2 శాతంగా చూపిస్తారా అని ఎద్దేవా చేశారు. సర్వే పూర్తిస్థాయిలో కాకుండానే లెక్కచెప్పడం వెనుక కుట్ర ఉందన్నారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచాల్సి వస్తుందని నామమాత్రంగా సర్వే చేపట్టడం బాధాకరమన్నారు. ఈ సమావేశంలో నాయకులు కొక్కు గంగాధర్, తిరుపురం రాంచందర్, రాచకొండ రోజా, బొమ్మిడి నరేశ్‌కుమార్, అనుమల్ల సంజయ్ సాగ్రూట్, మల్లీశ్వరి, రవి, హృషికేశ్, నర్సయ్య పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఉన్నత లక్ష్యంతో చదవాలి

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 4: విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి నారాయణ సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పదో తరగతి విద్యార్థులకు ప్రజ్ఞ పాటల పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఇంటర్ విద్యాధికారి నారాయణ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కాగా, మండల కేంద్రానికి చెందిన మోడల్ స్కూల్ విద్యార్థులు (ప్రథమ), వేములకుర్తి పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆసం సంజీవ్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు అశోక్, రమేశ్, రవి, మహేశ్, రంజిత్, అజయ్, మహేశ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED

CHANGE OF NAME

★Pathipaka Nehancy D/o. Pathipaka Harish, Mother Name Pathipaka Ramya (Old Name) H.No. 8-4-9 Gandhinagar, Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist. My Name was changed to **Pathipaka Himasutha** (New Name)
NTK-00000

CHANGE OF NAME

★I, BOGA KRSHNAHARI S/o. Boga Narsaiah R/o. H.No. 4-66, Kistampet, Raikal, Jagtial, T.S. I have changed my Name as **BOGA KRISHNAHARI** S/o. Narsaiah.
NTK-00000

CHANGE OF NAME

★Pathipaka Latha W/o. Pathipaka Srinivas (Old Name) H.No. 5-4-50, Pathipaka Street, Sircilla Town, Rajanna Sircilla Dist. My Name was changed to **PATHIPAKA VANI W/O. PATHIPAKA SRINIVAS** (New Name)
NTK-00000

CHANGE OF NAME

★I **REDDY SHIRISHA** W/o.REDDY VISHNU VARDHAN REDDY, HNO 10-3-493/A/10, FLAT NO 302, ROAD NO 5, MARVEL APARTMENT, VIVEKANANDAPURI, TOWN&DIST KARIMNAGAR, TELANGANA 505001, CHANGED MY NAME AS **PITTALA SHIRISHA** W/o. **REDDY VISHNU VARDHAN REDDY**
NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

రవితేజకు నగదు అందజేస్తున్న ఉపాధ్యాయులు

ఆర్థిక సాయం

వెల్గటూర్, ఫిబ్రవరి 4: ఎండపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో స్కావెంజర్‌గా పని చేస్తున్న కనుకుంట్ల నీలమ్మ కుమారుడు రవితేజ రోడ్డు ప్రమాదంలో వెన్నుపూసకు తీవ్రంగా గాయమై మంచానికే పరిమితమయ్యాడు. చికిత్స కోసం సుమారు రూ. 4 లక్షల వరకు అవసరం ఉండగా, అంత స్థోమత లేకపోవడంతో పాఠశాల ఉపాధ్యాయులు నీలమ్మ దీన పరిస్థితిని వివరిస్తూ ఉపాధ్యాయుల వాట్సాప్ గ్రూప్‌లో పోస్టు చేశారు. వివిధ ప్రాంతాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు తలా కొంత జమ చేయగా రూ. 63 వేలు పోగయ్యాయి. మండల విద్యాధికారి రాంచంద్రం చేతుల మీదుగా మంగళవారం రవి తేజకు అందజేశారు. ఉపాధ్యాయులకు నీలమ్మ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, రమేశ్, తిరుపతి, శ్రీధర్, రాజశేఖర్, కృష్ణారెడ్డి, నరేశ్ పాల్గొన్నారు.

వృద్ధుల సంరక్షణకు ప్రత్యేక చట్టాలు

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు

కోరుట్ల, ఫిబ్రవరి 4: వృద్ధుల సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు అమలు చేస్తున్నదని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని అసోసియేషన్ కార్యాలయంలో రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన వయోధికుల సంరక్షణ చట్టం పుస్తకాలను మంగళవారం ఆయన అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు హన్మంతరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్‌మోహన్, కోశాధికారి నల్ల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు సైఫొద్దీన్, సంయుక్త కార్యదర్శి రాజయ్య, అల్లూరి బాపు రెడ్డి, చిలుక గంగారాం పాల్గొన్నారు.

సీఐకి సత్కారం

సీఐ నిరంజన్ రెడ్డిని సన్మానిస్తున్న గోదూర్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 4: ఇటీవల ఇండియన్ పోలీస్ మెడల్ అందుకున్న సీఐ నిరంజన్ రెడ్డిని మెట్‌పల్లి సర్కిల్ కార్యాలయంలో గోదూర్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు మంగళవారం పూలమాల, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎడపెల్లి వెంకటస్వామి, ఉపాధ్యక్షుడు తడిసిన ప్రవీణ్, కోశాధికారి రాధారపు రాజు, సభ్యుడు వడ్లకొండ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

విపత్కర పరిస్థితుల్లో ఎన్‌డీఆర్‌ఎఫ్ సేవలు అమోఘం

ధర్మపురి, ఫిబ్రవరి 4: విపత్కర పరిస్థితుల్లో ఎన్‌డీఆర్‌ఎఫ్ సేవల అమోఘమని తహసీల్దార్ కృష్ణచైతన్య అన్నారు. జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం ఆధ్వర్యంలో అగ్నిమాపక దళం సంయుక్తంగా విపత్తు సమయంలో పాటించాల్సిన పద్ధతులపై మంగళవారం ధర్మపురి క్షేత్రంలో గోదావరి ఒడ్డున అవగాహన కల్పించారు. భూకంపాలు, తుఫాను, వరదలు, అగ్నిప్రమాదాలు లాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలు పాటించాల్సిన పద్ధతులను వివరించారు. సీపీఆర్ ద్వారా ప్రజల ప్రాణాలను ఎలా కాపాడాలో చూపించారు. ఈ కార్యక్రమంలో విపత్తు ప్రతిస్పందన దళం ఇన్‌స్పెక్టర్ ముకేశ్‌కుమార్, ఏఎస్ఐ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ శ్వేతకు నివాళి

ఎస్ఐ శ్వేత చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న యువకులు

వెల్గటూర్, ఫిబ్రవరి 4: గొల్లపల్లి మండలం చిల్వాకోడూర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎస్ఐ శ్వేతకు మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద యువకులు, పోలీసులు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు బందెల ఉదయ్‌కుమార్, జూపాక కుమార్, గుండ జగదీశ్వర్‌గౌడ్, గంధ్ర శ్రీకాంత్‌రావు, గుండాటి సందీప్‌రెడ్డి, తొగటి ప్రభాకర్, గోపతి నరేశ్, లకుమల్ల సాయి, నోముల వెంకట్‌రెడ్డి, రమణయ్య, కానిస్టేబుళ్లు ఆదిల్‌షా, నరేశ్, హోంగార్డులు రాజేశ్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ కాలనీవాసుల నిరసన

రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న బీసీ కాలనీ వాసులు

మేడిపల్లి, ఫిబ్రవరి 4: భీమారం మండలం మన్నెగూడెంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు వెళ్లకుండా గోడ నిర్మిస్తున్నారని మంగళవారం బీసీ కాలనీ వాసులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ, 2008లో పాఠశాలను నిర్మించినట్లు తెలిపారు. అప్పటి నుంచి మేన్ రోడ్ మీదుగా పాఠశాలకు వెళ్తున్నామన్నారు. కాగా, ఇప్పుడు ఓ వ్యక్తి వచ్చి ఈ భూమి తమదేనని గోడ నిర్మిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యను పరిష్కరించాలని బీసీ కాలనీవాసులు కోరుతున్నారు.

బేటీ బచావో... బేటీ పడావోపై అవగాహన

మాట్లాడుతున్న ఆశ కార్యకర్తలు

రాయికల్, ఫిబ్రవరి 4: మండలంలోని అల్లీపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశ డే సందర్భంగా బేటీ బచావో-బేటీ పడావోపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సమీనా తబస్సుమ్, మహిళా సాధికారత బృందం సభ్యులు బీ స్వప్న, గౌతమి, తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు నిధులు విడుదల చేయాలి

కథలాపూర్, ఫిబ్రవరి 4: మండలంలో దళితబంధు పథకం రెండో విడుత నిధులు విడుదల చేయాలని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం లబ్ధిదారులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దళితబంధు పథకం రెండో విడుతలో మండలంలో 60 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. అప్పటి వేములవాడ ఎమ్మెల్యే రమేశ్‌బాబు లబ్ధిదారుల జాబితాను కలెక్టర్‌కు అందించారన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా కొంత మంది లబ్ధిదారులకు నిధులు రాలేదని, ఈ విషయంలో అధికారులు న్యాయం చేయాలని కోరారు.

ఎరువులు మోతాదులో వాడాలి

మేడిపల్లి, ఫిబ్రవరి 4: వరి, మక్క, తదితర పంటలకు మోతాదులో ఎరువులను వాడాలని ఏవో షాహిద్ అలీ సూచించారు. భీమారం మండలం మోత్కురావుపేటలో వరి చేలను మంగళవారం ఆయన పరిశీలించారు. పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు శ్రీనివాస్, జనార్దన్, సతీశ్, మహేశ్ పాల్గొన్నారు.

కస్తూర్బాలో క్రీడా పోటీలు

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 4: జగిత్యాల అర్బన్ మండలంలోని కస్తూర్బాలో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా ఎస్వో కవిత, జిల్లా మహిళా సాధికారత బృందం సభ్యులు గౌతమి, స్వప్న, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్యూమరేటర్ల వేతనం విడుదల చేయాలి

వెల్గటూర్, ఫిబ్రవరి 4: కుల గణన సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు గౌరవ వేతనం వెంటనే విడుదల చేయాలని కోరుతూ భోజన విరామ సమయంలో పీఆర్‌టీయూ టీఎస్ ఎండపల్లి మండల శాఖ ఆధ్వర్యంలోఎంపీడీవో జక్కుల శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నిమ్మ రవి, జోగం శ్రీనివాస్, మామిడి సంతోశ్, ధర్మేందర్, జగన్నాథ రావు, తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేత

కొడిమ్యాల, ఫిబ్రవరి 4: మండల కేంద్రంలోని లక్ష్మీవేంకటేశ్వర ఆలయానికి పూడూర్ గ్రామానికి చెందిన బేతేల్లి అమరేందర్‌రెడ్డి-అంజలి దంపతులు రూ. 25,116 అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ పూజారి నాగరాజు రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

పనిముట్ల కిట్లు పంపిణీ

కథలాపూర్, ఫిబ్రవరి 4: మండలంలో 13 మంది లబ్ధిదారులకు విశ్వకర్మ యోజనా కింద మంగళవారం ఒక్కొక్కరికీ రూ. 15 వేల విలువైన పనిముట్ల కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు గాంధారి శ్రీనివాస్, ముత్యాల మురళి, శ్రీగద్దె ప్రభాకర్, ముత్యాల అంజయ్య, గొట్టిముక్కుల నరేందర్, కొమురోజి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు 3 నామినేషన్లు

జగిత్యాల, ఫిబ్రవరి 4: మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మంగళవారం మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో గ్రాడ్యుయేట్ స్థానానికి ఇద్దరు, టీచర్ స్థానానికి ఒక్కరు నామినేషన్లు వేశారు. అభ్యర్థుల నుంచి ఎన్నికల అధికారి, కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి తన చాంబర్‌లో నామినేషన్లు స్వీకరించారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానానికి ధర్మపురి మండలం తీగల ధర్మారం గ్రామానికి చెందిన వేముల కరుణాకర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా కోహెడ మండలం వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన పిడిశెట్టి రాజు నామినేషన్ దాఖలు చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి మంచిర్యాల పట్టణానికి చెందిన ఇన్నారెడ్డి తిరుమల్ రెడ్డి నామినేషన్ వేశారు. మంగళవారం నాటికి మొత్తం 8 మంది గ్రాడ్యుయేట్ స్థానానికి, నలుగురు ఉపాధ్యాయ స్థానానికి నామినేషన్ వేశారు.

దుబాయ్‌లో కోరుట్ల వాసి ఆత్మహత్య

కోరుట్ల, ఫిబ్రవరి 4: పొట్టకూటి కోసం దుబాయ్ బాట పట్టిన కోరుట్లకు చెందిన యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. పట్టణంలోని భీమునిదుబ్బకాలనీకి చెందిన పృథ్వీరాజ్ (32) మూడేళ్ల క్రితం దుబాయ్ వెళ్లాడు. అక్కడే ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్నాడు. పృథ్వీరాజ్ సోమవారం తన గదిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు స్నేహితుల ద్వారా కుటుంబసభ్యులకు సమాచారం అందింది. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు.

ఉరేసుకొని వివాహిత ..

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 4: మండలంలోని డబ్బా గ్రామానికి చెందిన నునావత్ సునీత(38) మంగళవారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ అనిల్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. సునీత ఎనిమిదేళ్లుగా తన తల్లిగారి ఊరు డబ్బ గ్రామంలో అన్న ఇంటి సమీపంలో రేకుల షెడ్డు వేసుకొని కూతురు అంజలితో కలిసి జీవనం సాగిస్తున్నది. కాగా, సునీత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా, దవాఖానల్లో చూయించుకోవడానికి డబ్బులు లేకపోవడంతో మనస్థాపం చెందింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో రేకుల షెడ్డులో ఇనుపరాడ్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. సునీత అన్న భూక్యా కాంతారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఓటర్ల జాబితాలపై నాయకులతో సమీక్ష

పెగడపల్లి: మండల పరిషత్ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి

పెగడపల్లి/రాయికల్/కొడిమ్యాల/కథలాపూర్, ఫిబ్రవరి 4: పెగడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నిలకల ఓటరు జాబితాల్లో అభ్యంతరాలు స్వీకరించేందుకు ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి అన్ని పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మహేందర్, నాయకులు లోక మల్లారెడ్డి, వొరుగల శ్రీనివాస్ యాదవ్, గంగుల కొమురెల్లి, ఇరుగురాల భూమేశ్వర్, ఎలగొండ కృష్ణహరి, చాట్ల విజయభాస్కర్, కొత్తూరి శంకర్, గంగాధర్ పాల్గొన్నారు. రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చిరంజీవి, ఎంపీవో సుష్మ, పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్ పాల్గొన్నారు. కొడిమ్యాల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో స్వరూప, నాయకులు చిలువేరి నారాయణగౌడ్, బండ నర్సింహారెడ్డి, రేకులపల్లి రవీందర్‌రెడ్డి, గడ్డం చంద్రమోహన్‌రెడ్డి పాల్గొన్నారు. కథలాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శంకర్, ఎంపీవో రాజశేఖర్, నరేందర్, నాయకులు కాయితి నాగరాజు, వెంకటేశ్వర్‌రావు, కల్లెడ శంకర్ పాల్గొన్నారు.

మండల విద్యాధికారికి ఆత్మీయ సత్కారం

ఎంఈవో శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పెగడపల్లి, ఫిబ్రవరి 4: పెగడపల్లి మండల విద్యాధికారిగా పని చేసి, కొడిమ్యాల మండలానికి బదిలీపై వెళ్లిన శ్రీనివాస్‌కు మంగళవారం స్థానిక ఎమ్మార్పీలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సులోచన, మండలంలోని వివిధ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు రాజమల్లు, మల్లేశం, సంతోష, ఐఈఆర్టీలు శ్రీలీల, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

డప్పులతో ఎమ్మార్పీఎస్ నాయకుల ర్యాలీ

పెగడపల్లి, ఫిబ్రవరి 4: పెగడపల్లిలోని నందీ చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు మంగళవారం ఎమ్మార్పీఎస్ మండల నాయకుల ఆధ్వర్యంలో వంద డప్పులతో భారీ ర్యాలీ, ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తూరి బాబు, కొత్తపల్లి అమర్‌నాథ్, ఆరెల్లి లక్ష్మీరాజు, అక్కినపల్లి కుమార్, దీకొండ మహేందర్, బాలె అంజయ్య, చందు, అంజయ్య, స్వామి, రాజయ్య, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

పసుపు ధర క్వింటాలు @ రూ.12,001

మెట్‌పల్లి, ఫిబ్రవరి 4: మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం పసుపు కాడి (కొమ్ము)క్వింటాల్‌కు గరిష్ఠ ధర రూ.12,001 కనిష్ఠ ధర రూ.7,612 పలికింది. అలాగే, పసుపు గోళ (మండ)కు గరిష్ఠ ధర రూ.9,511, కనిష్ఠ ధర రూ.7,666, పసుపు చూర క్వింటాల్‌కు గరిష్ఠ ధర రూ. 10,316, కనిష్ఠ ధర రూ.8,666 పలికినట్లు మార్కెట్